## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక






క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 189 | గురువారం | 09-04- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 189 | Thursday | 09-04- 2026 | Price: ₹3/- | Pages: 8


# అమెరికా సీజ్ ఫైర్

**ఇరాన్‌తో యుద్ధానికి 15రోజుల విరామం**



- పాకిస్తాన్ ప్రధాని సూచనల మేరకేన్న ట్రంప్
- రేపు ఇస్లామాబాద్‌లో ఇరుదేశాల ప్రతినిధుల భేటీ
- హర్మూజ్‌పై సుంకాలు విధింపును సమర్థిం చుకున్న ఇరాన్
- కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి
- రాబోయే రోజుల్లో పశ్చిమాసియాలో స్వర్ణ యుగం
- ఇదో గొప్ప సుదినమంటూ ట్రంప్ పోస్ట్
- కాల్పుల విరమణను స్వాగతించిన భారత్

**వాషింగ్టన్, ఏప్రిల్8:**
గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా `ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ `అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా,

మిగతా 2లో



## ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్ట్ సబ్సిడీ

- రూ.41,533.81 కోట్లు కేటాయింపు
- కేంద్ర కేబినెట్ ఐదు కీలక నిర్ణయాలు
- జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

**న్యూఢిల్లీ, ఏప్రిల్8:**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు

మిగతా 2లో

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ


- విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం
- తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

3

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

- 10 నిమిషాల్లో 100 ఎయిర్ స్ట్రైక్స్
- హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా దాడులు

**టెలీఅవీవ్, ఏప్రిల్8:**
లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీతావహ దాడులకు పాల్పడింది. 10నిమిషాల వ్యవధిలో లెబనాన్ లోని పలు ప్రదేశాలపై 100 ఎయిర్



మిగతా 2లో



## ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి

- సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా ఆలోచించొద్దు
- భాగస్వామ్యంగా భావించినప్పుడే వంద శాతం ఫలితాలు
- మీకు అవసరమైన సహకారం మేం అందిస్తాం
- సీఎస్ఆర్ నిధులపై కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎసఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో

మిగతా 2లో

## వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన

**వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించ నున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో



మిగతా 2లో



## మంత్రులపై బురదజల్లడమే బీఆర్ఎస్ పని

- వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం
- నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములపై నిందలు
- హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలు
- మండిపడ్డ మంత్రి పొంగులేటి

3



## కాళేశ్వరం మోటార్లను ధ్వంసం చేసే కుట్ర

- ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేస్తున్నారు
- సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆరఎస్

మిగతా 2లో



3

## భవానీపూర్ లో మమత నామినేషన్

- భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు
- నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి

## ఏసీబీకి చిక్కిన ఇద్దరు పోలీస్ అధికారులు

**రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
అవినీతి నిరోధక శాఖ అధికారులు మరో ఇద్దరు ప్రభుత్వ అధికారులు చిక్కారు. ఉదయం మహబూబాబాద్ మండలం గూడురు గ్రామంలో ఎంఈవో, స్కూల్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ పట్టుబడగా తాజాగా శంషాబాద్ పరిధిరో సర్కిల్ ఇన్స్‌పెక్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్ ఏసీబీ వలకు చిక్కారు. శంషాబాద్ పరిధిలోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్





## రేవంత్ సర్కార్ ఢిల్లీకి గులాంగిరీ

- ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం
- కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం
- కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా పోరాటాలు
- ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగ[illegible]తి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత

మిగతా 2లో

## తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

- ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు.. మరో యువకుడు మృతి



3

## కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా?

- అప్పడే వెళ్లి రైతులను వేధించాలా?
- హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ

**సంగారెడ్డి, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
ఐలాపూర్‌లోని సర్వే నంబర్ `1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందక[illegible]ష్ణ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం



మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
# QUICK TODAY

గురువారం 9 ఏప్రిల్ 2026 quicktodaynews.com


తరువాయి పేజీ..



## రేవంత్ సర్కార్ ఢిల్లీకి గులాంగిరీ

రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆరఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరపున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు.

## కాళేశ్వరం మోటార్లను ధ్వంసం చేసే కుట్ర

డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంపల్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆరఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

## ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ

తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనరీ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా?

లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు. ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎసఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎసఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించు కుంటున్నందున తమ సీఎసఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎసఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎసఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ



సీఎసఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.



## లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

స్ట్రయిక్స్ చేసింది. ఈ దాడుల్లో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. క్షతగాత్రుల హాహాకారాలతో అక్కడి పరిస్థితులు దారుణంగా మారాయి. దాడులు జరిగిన ప్రాంతాల్లో అంబులెన్సులు, వైద్య సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు రెడ్‌క్రాస్ వెల్లడించింది. క్షతగాత్రులతో లెబనాన్‌లోని అన్ని ఆసుపత్రులు నిండిపోయాయని ఆరోగ్య మంత్రి తెలిపారు. 1982 తర్వాత లెబనాన్‌పై ఇదే అతిపెద్ద దాడి అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో లెబనాన్‌లో ప్రముఖ మతపెద్ద సాధిక్ అలీ నబుల్సీ మృతి చెందారు. బీరుట్ సహా పలు ప్రాంతాల్లోని హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ దేశంపై దాడులు చేయడానికి హెజ్‌బొల్లా ఉపయోగించే కమాండ్-అండ్-కంట్రోల్ కేంద్రాలు, ఉగ్ర స్థావరాలు, ఇతర మౌలిక సదుపాయాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడులపై హెజ్‌బొల్లా నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా భాగమని మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక సీజ్‌ఫైర్ ఒప్పందంపైనా ప్రభావం పడే అవకాశం ఉంది.

## కాలుష్య కాసారంగా బంజారా లేక్

**చెరువు రక్షణకు చర్యలు తీసుకుంటామన్న రంగనాథ్**

**ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి పరిశీలన**



హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):
బంజారాహిల్స్‌లో ఉన్న బంజారా లేక్ ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాజ్ బంజారా ముందున్న చెరువు తీవ్ర కాలుష్యంతో దుర్గంధభరితంగా మారిందంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కమిషనర్ రంగనాథ్ బుధవారం ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి బంజారా లేక్ ను పరిశీలించారు. చెరువులోకి మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు రంగనాథ్. ఒకప్పుడు మంచినీటి సరస్సుగా బంజారా లేక్ ఇప్పుడు అత్యంత కలుషిత జలవనరుగా మారిందని అన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో రహదారి నిర్మాణం, చెరువు ఉనికికే ముప్పు తెచ్చిందని అన్నారు. కట్టమైసమ్మ ఆలయానికి వెళ్లే మార్గం ఆక్రమణపై భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని.. ప్రభుత్వ భూమిని కాపాడుతూ చెరువు పునరుద్ధరణకు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామన్నారు కమిషనర్ రంగనాథ్. నివాసాలను ప్రభావితం చేయకుండా చెరువు రక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నాలాలు మూసివేసే నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రంగనాథ్. అనంతరం శంషాబాద్ లోని మామిడిపల్లిలో నాలుగైదు చెరువులు మాయమయ్యాయన్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు రంగనాథ్. ఒంగోని కుంట, కనకయ్య కుంట, మర్రివాణి కుంట, ఎర్రకుంట ఆక్రమణలపై సీరియస్ అయ్యారు రంగనాథ్. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నుంచి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన

రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

## ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలి



**సీఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ**

**సీఎంను కలిసిన టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్**

హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎఫ్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎసఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

గురువారం 9 ఏప్రిల్ 2026 quicktodaynews.com 



## కేంద్ర మాజీమంత్రి మొహిసినా కిద్వాయ్ మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్8:**
సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్రమంత్రి మోహ్సినా కిద్వాయ్ మరణించారు. వయస్సు రిత్యా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె నొయిడాలోని మెట్రో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం తెల్లవారుజామున మరణించినట్లు కుటుంబసభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.00గంటలకు అంత్యక్రియలు జరపనున్నట్లు ఆమె అల్లుడు రజీ ఉర్ రెహ్మాన్ కిద్వాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్‌గాంధీ ప్రభుత్వ హయాంలో కిద్వాయ్ పలు కీలకమైన శాఖల బాధ్యతలను చేపట్టారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యురాలిగాను పనిచేశారు. గతంలో ఆమె కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో,పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీలో కూడా సభ్యురాలిగా పనిచేశారు.

## 40 రోజుల యుద్ధంతో ఏం సాధించారు

### కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, ఏప్రిల్8:**
ఇరాన్‌పై 40 రోజుల యుద్ధంతో అమెరికా ఏమి సాధించిందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు సిద్ధంగా ఉండాలనే షరతుపై మధ్యప్రాచ్యంలో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణలో భాగంగా వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచారన్న మీడియా నివేదికలపై బుధవారం ఆయన స్పందించారు. యుద్ధ ప్రారంభం కావడానికి ముందే ఆ మార్గం 'తెరిచి వుండటంతో పాటు స్వేచ్ఛగా అందుబాటులో' ఉందని అన్నారు. ఈ 39 రోజుల యుద్ధం అమెరికా ఏమి సాధించిందని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## పైలట్ శిక్షణకు వచ్చిన యువతిపై అత్యాచారం

### యువతిపై ట్రైనీ ఇన్‌స్ట్రక్టర్ పలుమార్లు అఘాయిత్యం

### ఫిర్యాదుతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఏవికన్స్ పైలెట్ శిక్షణ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న యువతిపై ట్రైనీ ఇన్ స్పెక్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే సంస్థలో శిక్షణ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న కేరళకు చెందిన నసిముద్దీన్ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు . ఈ కేసులో నసీముద్దీన్ కు సహకరించిన దమ్మాయిగూడ కు చెందిన మరొక శిక్షణ ఇచ్చే ఇన్స్పెక్టర్ సల్మాన్. యువతి పై అత్యాచారం జరిపి వీడియోలు ఫోటోలు తీసుకుని పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డాడు నసీముద్దీన్. ట్రైనింగ్ కోసం వచ్చిన యువతిని మాయ మాటలతో లొంగ దీసుకున్న ట్రైనర్ నసిముద్దీన్. పలు మార్లు వేధింపులకు పాల్పడడంతో యువతి ట్రైనింగ్ ఆపేసింది. 2025 అత్యాచారం జరిగిన ప్రాంతం బేగంపేట పరిధిలో ఉండడం తో బేగంపేట పోలిస్ లకు ఫిర్యాదు చేసింది.

## బీజేపీ చెప్పుచేతల్లో ఎన్నికల సంఘం

### ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు

**న్యూఢిల్లీ, ఏప్రిల8:**
భారత ఎన్నికల సంఘం బిజెపి కింద పనిచేస్తోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని ఆమఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ ఇసిపై తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం ఉదయం తృణమూల్ కాంగ్రెస్ బృందం భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ని కలిసి.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఎన్నికలు భయరహితంగా, హింసారహితంగా, బెదిరింపులు, ప్రలోభాలు, దాడులు లేకుండా జరపాలని కోరింది. అయితే ఇసికి, టిఎంసి బృందానికి మధ్య ఏడు నిమిషాల పాటు సమావేశం జరిగింది. ఈ చర్చల్లో తాము చెప్పినవి వినకుండా ఇసి చీఫ్ జ్ఞానేశ్ కుమార్ ఇక్కడి నుంచి వెళ్లిపోండి అని అవమానించినట్లుగా టిఎంసి బృందం వెల్లడించింది. టిఎంసి బృందానికి జరిగిన అవమానంపై ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ స్పందించారు.

## ఉమ్మడి నిజామాబాద్‌లో పులి సంచారం

### ఆందోళనకు గురవుతున్న సమీప గ్రామాల జనం

**నిజామాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మధ్య పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పులి ఉందన్న సమాచారం స్థానిక గ్రామాల ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. కొన్ని రోజులుగా దోమకొండ, బిక్కనూర్, మాచారెడ్డిలో పులి సంచరిస్తోంది. గేదెలు, ఆవులను మేపేందుకు పశువుల కాపరులు వెళ్లగా.. ఆయా ప్రాంతాల్లో పశువులపై పెద్దపులి ఒక్కసారిగా దాడి చేస్తోంది. ఆహారం కోసం వాటిని చంపేస్తోంది. భయంతో పరుగులు తీసిన పశువుల కాపరులు.. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు మాచారెడ్డి అటవీ ప్రాంతాన్ని జల్లెడపడుతున్నారు. పులి కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా పెట్టి దాన్ని పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కెమెరాలకు చిక్కితే అనంతరం బోను ద్వారా దాన్ని బంధిస్తామని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.

## జలవిహార్‌లో ఆర్వో ప్లాంట్ పేలుడు

### ఇద్దరికి గాయాలు...ఆస్పత్రికి తరలింపు

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
జలవిహార్ లో ఆర్వో ప్లాంట్ పేలుడు ఘటన కలకలం రేపింది. నీటిని సరఫరా చేసే ఆర్వో ప్లాంట్ ఒక్కసారిగా బ్లాస్ట్ అవ్వడంతో భయాందోళనకు గురయ్యారు సందర్శకులు. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. జలవిహార్ కు నీటిని సరఫరా చేసే ఆర్వో ప్లాంట్ పేలింది. ఈ ఘటనలో ప్లాంట్ దగ్గర పనిచేస్తున్న ఇద్దరు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు ధాటికి ఆర్వో ప్లాంట్ పరికరాలన్నీ తునాతునకలు అయ్యాయి. ఆర్వో ఫిల్టర్ లేదా కంప్రెషర్ లో అధిక ప్రెషర్ ఏర్పడడమే పేలుడుకు కారణమని భావిస్తున్నారు పోలీసులు. గాయపడిన ఇద్దరినీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.సమ్మర్ కావడంతో జలవిహార్ కు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటోంది... ఇలాంటి సమయంలో ప్రమాదం జరగడం పట్ల సందర్శకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రులపై బురదజల్లడమే బీఆర్ఎస్ పని

### వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం

### నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూమలపై నిందలు

### హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా

### మండిపడ్డ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆరఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆరఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆరఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆరఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆరఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.


# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

### విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం

### తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది.చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.



## తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

### ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు.. మరో యువకుడు మృతి

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. మూడు కుటుంబాల్లో కడుపుకోత పెట్టాడు. ముగ్గురు యువకులు దర్మరణం చెందారు. భవిష్యత్‌పై ఎంతో కలలతో ఇంజనీరింగ్‌లో అడుగుపెట్టిన ఇద్దరు విద్యార్థులు అసువులు బాసారు. వివరాల్లోకి వెళితే.. సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి.. ద్విచక్ర వాహనాన్ని, నడిచి వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. వీరిని వంద మీటర్ల వరకు ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఘటనలో ద్విచక్రవాహంపై వెళ్తున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచివెళ్తున్న మరో యువకుడు కూడా మృతి చెందాడు. దీంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. భారీగా పోలీసులు మోహరించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రమాదం చేసిన వ్యక్తిని తమకు అప్పగించాలని విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భవానీపూర్ లో మమత నామినేషన్

### భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు

### నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి

**కోల్‌కతా, ఏప్రిల్8:**

పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపుర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతు దారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

## సంపాదకీయం

# ఇరాన్ యుద్ధంతో అమెరికా సాధించిందేమిటి?

అమెరికా`ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్ల కల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగి పోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడి నందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిప దార్థాల వీద అదుపు సంపాదిం చడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్ధంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో`ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని`20 శాతం మాత్రమే హోర్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధ పడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను స ష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ వీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగ లదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించ డానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టు బడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు`డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల వీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగ లనన్న ధీమాతో అమెరికా ఇరాన్ వీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకో వాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బల పరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

# అమెరికా సీజ్ ఫైర్



'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుం టున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. శుక్రవారం ఇస్లామాబాద్‌లో ఇరుదేశాల ప్రతిని ధుల భేటీ కానున్నట్లు తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీక రించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.



### కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ప్రకటన చేశారు. ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం అన్నారు. ఇరాన్ ఇదే కోరుకుంటోందన్నారు. తాజా వార్‌లో ఇరాన్ చాలా దెబ్బతిన్నట్లు చెప్పారు. హోర్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల సందడి పెరుగుతుందని, దీనికి అమెరికా సహకరిస్తుందన్నారు. చాలా పాజిటివ్ యాక్షన్ ఉండబోతుందన్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదిస్తారని, ఇరాన్ మళ్లీ పునర్ నిర్మాణ పనలు మొదలు పెడుతుందన్నారు. ఇక రాబోయే రోజుల్లో పశ్చిమా సియాలో స్వర్ణ యుగం ఉండబోతుందన్నారు. తనకు నమ్మకం ఉందన్నారు. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని విక్టరీగా చెప్పుకున్నారు. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇండోనేషియా స్వాగతించింది. ఇరు దేశాలు సార్వభౌమత్వాన్ని గౌరవించాలని పేర్కొన్నది. దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు అని ఇండోనేషియా విదేశాంగ శాఖ ప్రతినిధి యెన్నె మివాంగ్‌కాంగ్ తెలిపారు. కాగా ఇరాన్`అమెరికాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణను భారత్ స్వాగతించింది. పశ్చిమాసియాలో శాశ్వత శాంతి కోసం ఉద్రిక్తతలను తగ్గించాలి, చర్చలు, దౌత్యం కోసం పిలుపునివ్వాలని సూచించింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

# వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై దుండగుల రాళ్లదాడి

### గస్తీ పోలీసులు రావడంతో ముఠా పరార్
### ముఠాలో పోలీసులకు చిక్కిన ఇద్దరు మహిళలు


**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
ఒడిశా, బిహార్ రాష్ట్రాల తరహాలో తెలంగాణలోనూ రైలుపై దాడి జరగడం కలకలం రేపింది. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సవీపంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ లక్ష్యంగా దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తమవ్వడంతో దుండుగులు పారిపోయారు. ఈ క్రమంలో వారిని పట్టుకు నేందుకు సినీఫక్కీలో పోలీసులు చేజింగ్ చేశారు. కానీ 30 మంది గ్యాంగ్ తప్పించుకుని వెళ్లింది. అయితే గ్యాంగ్‌లోని ఇద్దరు మహిళలు మాత్రం పట్టుబడ్డారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయలేర్దిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ గతరాత్రి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ దాటుతున్న సమయంలో ట్రాక్ పక్కన 30 మంది గ్యాంగ్ మాటు వేసి ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించింది. కిటికీలు, బోగీలకు రాళ్లు తగలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సరిగ్గా అదే సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ఆ గుంపును గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. గ్యాంగ్‌ను పట్టుకు నేందుకు పోలీసులు యత్నించగా.. సుమారు 30 మంది గుంపు పోలీసులనే రౌండప్ చేసి దాడికి యత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అదనపు బలగాల సాయం కోరారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలో వారిని కిలోవీటర్ల మేర ఛేజ్ చేశారు. కానీ నందిగామ మండలంలోని పాత జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎన్‌సీఎల్ వెంచర్ గుండా పరుగులు తీసి చీకట్లో తప్పించుకున్నారు. కానీ ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు. వారిని బిహార్,



ఒడిశా, రాజస్థాన్‌కు చెందిన ముఠాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అరెస్టయిన ఆ ఇద్దరు మహిళలను విచారించగా, తాము రుద్రాక్ష మాలలు అమ్ముకోవడానికి వచ్చామని చెబుతున్నారు. అయితే, అర్ధరాత్రి వేళ రైలుపై దాడికి గల కారణాలపై వారు సరైన వివరణ ఇవ్వడం లేదని, వారి వేషధారణ, ప్రవర్తనపై పోలీసులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరంతా పక్కా ప్రణాళికతోనే రైళ్లను లక్ష్యంగా చేసుకున్నారా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. పరారైన ఆ 30 మంది గుంపు కోసం పోలీసులు రాత్రంతా వెంచర్లలో గాలింపు చర్యలు చేపట్టారు. రాజస్థానీ వేషధా రణలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నందిగామ, తిమ్మాపూర్ పరిసర గ్రామాల్లోని ప్రజలు అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకూడదన్నారు రైల్వే ట్రాక్‌ల సవీపంలో అనుమానిత కదలికలు ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలని కోరారు. ప్రస్తుతం పోలీసులు ప్రత్యేక బ ందాలతో గాలింపు ముమ్మరం చేశారని, ఈ ముఠా వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా లేదా వీరు దొంగతనాల కోసం ఇలా చేస్తున్నారా అనేది తేలాల్సి ఉంది.

### వనపర్తిలో హరీష్ రావు
# సభకు అనుమతి రద్దు
### హైకోర్టుకు వెళతామన్నా మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**



కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలనలో అప్రజాస్వామిక విధానాలు కొనసాగుతున్నాయని బిఆరఎస్ నేతలు మండిపడుతున్నారు. పరిగి రైతుల పరామర్శకు వెళ్లి బీఆరఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టు చేసిన సర్కార్.. వనపర్తిలో హరీశ్‌రావు బహిరంగ సభకు అనుమతులను రద్దు చేసింది. వనపర్తి నియోజకవర్గం రేవల్లి మండలంలో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత 100 రోజులుగా రైతులు దీక్షలు చేస్తున్నారు. వారికి మద్దతుగా ఈ నెల 9వ తేదీన హరీశ్‌రావు బహిరంగ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సమావేశానికి అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరారు. ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో రైతులు, బీఆరఎస్ శ్రేణులు సభ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ అకస్మాత్తుగా గతంలో ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది. హరీశ్‌రావు సభకు అనుమతులు రద్దు చేయడంపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టుకు వెళ్లి సభకు అనుమతులు తెచ్చుకుంటామని తెలిపారు. ప్రజలు, రైతాంగం తరపున ప్రశ్నిస్తున్న ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్ని స్తుందని మండిపడ్డారు. బీఆరఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కాదని తెలిపారు. తాము కేసులు, బెదిరింపులకు భయపడితే ఈ తెలంగాణ వచ్చేది కాదని స్పష్టం చేశారు.

### ఎన్నికల సంఘంతో టీఎంసీ భేటీ రసాభాస

**కోల్‌కతా, ఏప్రిల్8:**



బెంగాల్‌లో బుధవారం తృణమూల్ కాంగ్రెస్ బృందం`ఎన్నికల సంఘం మధ్య జరిగిన సమావేశంలో రసాభాస నెలకొంది. ఏడు నిమిషాల పాటు జరిగిన సమావేశం అనంతరం ఇరు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. సమావేశం అనంతరం టీఎంసీ రాజ్యసభ ఎంపీ డెరెక్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖను తాము ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు అందజేశామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల అధికారులకు భాజపాతో సంబంధాలున్న నిర్దిష్ట ఉదంతాలను ఆయన ముందు లేవనెత్తామన్నారు. దీంతో ఎన్నికల సంఘం అధిపతి ఆగ్రహంతో తమను సమావేశం నుంచి బయటకు వెళ్లిపొమ్మన్నారని ఆరోపించారు. మరోవైపు టీఎంసీ నేతల సమావేశంలో ఓ ఎంపీ అరుస్తూ గందరగోళం స ష్టించారని ఈసీ ఆరోపించింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతున్న సమయంలో టీఎంసీ ఎంపీ ఇతర ఎన్నికల కమిషనర్లపై కేకలు వేస్తూ.. ఆయనను మాట్లాడకుండా అడ్డుకున్నారని తెలిపింది. బెంగాల్‌లో ఎటువంటి హింసాత్మక ఘటనలు, బెదిరింపులు, ప్రలోభాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. టీఎంసీ అధికారిక బందంతో సమావేశం అనంతరం ఆ పార్టీకి ఎన్నికల సంఘం అల్టిమేటం జారీ చేసింది. ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని సూచించింది. ఓటింగ్ సమయంలో బూత్

## ఆమనగల్లులో ధాన్యం కొలుగోలు కేంద్రం ప్రారంభం





**వేములపల్లి, ఏప్రిల్ 8(క్విక్ టుడే )**

వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్ గ్రామంలో ఎమ్మార్వో హేమలత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించినటువంటి పంట ను మధ్య దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని ఉద్దేశంతోటి ప్రభుత్వ మే స్వయాన ఐకెపి సెంటర్లు ఏర్పాటుచేసి స్వయన రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు.ఇట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ద్వారా వచ్చే మద్దతు ధరను పొందాలన్నారు.కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని తాలు మరియు మాగి గింజ లేకుండా ఎండబెట్టి మరియు వడ్లు తూర్పార బట్టి కొనుగోలు చేసేటటువంటి సభ్యులకు సహకరించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసేటటువంటి మహిళా సంఘ నిర్వాహకులు కాంటాల తూకం విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కొనుగోలు చేయాలని ఏదైనా అవకతవకలు జరిగినట్టయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సోమయ్య, ఏపిఎం జానకి, ఆర్ ఐ మహేందర్ రెడ్డి, ఎం ఏ ఓ రమేష్, స్థానిక సర్పంచ్ పిల్లల సందీప్, లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్, సిసి గోపి, చుక్కయ్య గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు కుంచం నాగమణి, స్థానిక వార్డ్ మెంబర్లు మరియు సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**జనగామ, ఏప్రిల్ 08(క్విక్ టుడే న్యూస్):**

కళ్యాణం చేసుకున్న కావ్య అఖిలేష్ గుప్తా సందర్భంగా కూతురు తల్లిదండ్రులు గజ్జి విద్యావతి వీరన్న గుప్త జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా కళ్యాణ వేడుకలు జరిపించారు
ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు కళ్యాణం జరుపుకుంటున్నాం నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గజ్జి విద్యావతి వీరన్న గుప్తా కి ధన్యవాదాలు తెలియజేశారుఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దర్దేపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**పాలకుర్తి ఏప్రిల్ 08 (క్విక్ టు డే న్యూస్ ):**

దర్దేపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం విశేషంగా నిలిచింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో డి ఈ ఓ గా వరుణ్ తేజ్, ఎమ్ ఈ ఓ గా అక్షిత్, ఎచ్ ఎమ్ గా సహర్షిణి బాధ్యతలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల ప్రతిభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవగిరి సూర్యప్రకాశ్ అభినందించారు.
అలాగే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. కె. వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట నర్సయ్య, నాగ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.ఈ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.

# టాటా బిల్డింగ్ ఇండియా వ్యాస పోటీల్లో సుధా టెక్నో స్కూల్ విద్యార్థులు

**ఆత్మనిర్భర్ భారత్' వ్యాస పోటీల్లో ప్రతిభ చాటిన సుధా టెక్నో విద్యార్థులు**

**యోగ్యశ్రీ, అఫ్షా షిరీన్‌లకు గోల్డ్ మెడల్స్**

**పాలకుర్తి ఏప్రిల్ 08(క్విక్ టు డే న్యూస్ ):**

ప్రముఖ భారతీయ పారిశ్రామిక దిగ్గజం టాటా గ్రూప్ (టాటా గ్రూప్ ) దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన లి" లిటాటా బిల్డింగ్ ఇండియా స్కూల్ ఎస్సే కాంపిటీషన్ లో సుధా టెక్నో స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, వారిలో దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించారు.?' ఆత్మ నిర్భర్ భారత్ ' దిశగా విద్యార్థుల అడుగులు?ఈ ఏడాది " ఆత్మ నిర్భర్ భారత్ " (స్వయం సమృద్ధి భారతావని) అనే ప్రధానాంశంపై పోటీలు జరిగాయి. భారతదేశం అన్ని రంగాల్లో స్వయం ప్రతిపత్తి సాధించాలనే లక్ష్యంతో, విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను వ్యాసాల రూపంలో పొందుపరిచారు. ఈ పోటీల్లో సుధా టెక్నో స్కూల్ నుండి సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.?









విజేతల వివరాలు: ?పోటీలను జూనియర్,సీనియర్ కేటగిరీలుగా నిర్వహించి, విజేతలను ప్రకటించారు:? జూనియర్ విభాగం ( 6, 7, 8 తరగతులు ): ?గోల్డ్ మెడల్ : పోలాస యోగ్యశ్రీ? సిల్వర్ మెడల్: మంచినీళ్ళ వైష్ణవి ?బ్రాంజ్ మెడల్ : మూల సమనీత? సీనియర్ విభాగం (9, 10 తరగతులు): ?గోల్డ్ మెడల్ : అఫ్షా షిరీన్? సిల్వర్ మెడల్ : బాలగాని లాసిని? బ్రాంజ్ మెడల్: రాపాక సహస్ర?బహుమతుల ప్రధానోత్సవం?టాటా కంపెనీ తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త సాయి కృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు.?ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో వనరుల సృష్టి, ఎగుమతుల ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులు చూపిన అవగాహన అభినందనీయమన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థులను భవిష్యత్తు భారత నిర్మాణంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.
?విజేతలను పాల్గొన్న విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాటర్ మిలన్ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్న మోర్తాల శిరీష్ రెడ్డి

**జనగామ, ఏప్రిల్ 08(క్విక్ టుడే న్యూస్):**

ఎండాకాలం దృశ్య జనగామ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాటర్ మిలన్ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్న మోర్తాల శిరీష్ రెడ్డి ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఆలేరు మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మోర్తాల శిరీష్ రెడ్డి జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా



కార్యక్రమాలు గత దశాబ్ద కాలంగా చూస్తూ తన వంతు సహకారంగా ఈరోజు జనగామ పట్టణంలో ఎండ తీవ్రత దృశ్య ప్రజలకు వాటర్ మిలన్ అందించి మానవత్వాన్ని చాటుకున్నారని ప్రతి ఒక్కరు భారతదేశంలో ఆకలి చావు లేకుండా నియంత్రణ లక్ష్యంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నిరాశ్రయులకు మతిస్థిమితం లేని వారికి అనాథలకు నిరుపేద కుటుంబాలకు మీ దగ్గర్లో ఉన్న వారికి చేయితనందించాలని ప్రజలు యువత ఒకే వేదికపై వచ్చి మీ మీ గ్రామ స్థాయి పట్టణ స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారుఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే నేరుగా ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ.**

మహబూబాబాద్ ఏప్రిల్ 9 మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ( డి ఎల్ ఎస్ ఏ)ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఏకశిల విద్యాలయంలో విద్యార్థులకు ప్రాథమిక హక్కులు మరియు విధులు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వై చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ..రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే పౌరులు నేరుగా రాష్ట్ర హైకోర్టు లేదా దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆశ్రయించవచ్చునని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు తమకు రాజ్యాంగం




కల్పించిన విద్యా హక్కు, సమానత్వపు హక్కు మరియు స్వేచ్ఛా హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.హక్కులతో పాటు రాజ్యాంగం పట్ల గౌరవం, దేశ సమగ్రతను కాపాడటం వంటి ప్రాథమిక విధులను నెరవేర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు.అనంతరం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణ మాట్లాడుతూ.. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు,న్యాయ సహాయం ఎలా పొందాలో ఉదాహరణ లతో ఉద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలోఏకశిల విద్యాలయ ప్రధానోపాధ్యాయులు డేవిడ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీతకు అవార్డ్ ఇచ్చిన ఏసిబి

**జిల్లాలో ఏసీబీ వలలో గూడూరు మండల విద్యాధికారి రవీందర్, మరో ఉద్యోగి .**

**మహబూబాబాద్ ఏప్రిల్ 8**


మహబూబాబాద్ జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించి గూడూరు మండల విద్యాధికారి రవీందర్‌తో పాటు టీచర్ చంద్రమౌళి మరో ఉద్యోగిని లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఫిర్యాదు మేరకు నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో నగదు స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది.మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఇంచార్జ్ ఎంఈఓ,అయోధ్య పురంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు,మండలంలోని వాగ్య తండాకు చెందిన రవీందర్ అనే ఉపాధ్యాయుడు రిటైర్మెంట్ బెనిఫిట్ కోసం సంతకం చేయాలని అడగగా 45 వెలు డిమాండ్ చేసినట్లుగా తెలిసింది బాధ్యత ఉపాధ్యాయుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారు ప్రాణాలిక బద్ధంగా ట్రాప్ నిర్వహించారు ఈ ట్రాప్ లో భాగంగా లంచం తీసుకున్న సమయంలో వీరి ఇద్దరూ రెడ్ అండ్ గా పట్టుకున్నారు ఈ ఘటనలో రవికుమార్ చంద్రమౌళి అదుపులోకి తీసుకొని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు వీటిని ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లుగా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.ఎవరైనా లంచం అడిగితే టూల్ ఫ్రీ నెం. 1064 లేదా 9153088912 కంప్లైంట్ తెలియజేయాలని అన్నారు.






### ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

## బేటి పడావో - బేటి బచావో కార్యక్రమం



**నార్కట్ పల్లి, ఏప్రిల్ 8(క్విక్ టుడే న్యూస్ :**

మండల కేంద్రంలోని నక్కలపల్లి గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ పడావో – భేటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అంజమ్మ మాట్లాడుతూ.. పిల్లలందరూ చదువుకోవాలని, ఆరోగ్య నియమాలను పాటించాలని ఆమె అన్నారు . వారి రక్షణ కోసం ఉన్న చట్టాలను ఉపయోగించుకొని చక్కగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సప్పిడి గూడెం ఉపాధ్యాయులు, పెద్దబావిగూడెం, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు, ప్రధాన ఉపాధ్యాయులు రవిబాబు పాల్గొన్నారు.

## ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శిగా కుమ్మరి శంకర్




**నార్కట్ పల్లి, ఏప్రిల్ 8 ( క్విక్ టుడే న్యూస్ ):**

ప్రజానాట్యమండలి నల్గొండ జిల్లా ఎనిమిదవ మహాసభలు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షునిగా నాంపల్లి చంద్రమౌళి, కార్యదర్శిగా రెండవసారి కూడా కుమ్మరి శంకర్ ఎన్నికయ్యారు. రెండవసారి ఎన్నిక కావడంతో మరో 32 మంది జిల్లా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో ఆమనగంటి ఐలయ్య, మాద సైదులు, చింతల విజయ, పల్ల ప్రసాద్, బుట్టల సైదులు, చిలుకూరి బిక్షం, వల్లూరి శ్రీశైలం, మేడి అంజమ్మ, కమలాపురం సుమలత ఎన్నికయ్యారు.

### పెంబర్తి గ్రామంలో

## అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభం

### శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ రేఖరాజు



**జనగామ, ఏప్రిల్ 08(క్విక్ టుడే న్యూస్):**

జనగామ మండలం పెంబర్తి గ్రామంలో సర్పంచ్ రేఖరాజు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఒకటో వార్డులో మరియు ఎనిమిదవ వార్డుల్లో అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించడానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండబోయిన రాజు, మంద మణికంఠ, బండ ప్రభాకర్, అంబాల లోకేష్, బైరి కావేరి, కురోజు అన్నపూర్ణ, గొలుసుల బాలమణి, పల్లె కవితా సంపత్, సంకటి కవిత, ఆవుల ప్రశాంత్ రెడ్డి, ఆత్మకూరి కిషన్, గ్రామ కార్యదర్శి వేణు మాధవ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మణుగూరులో 108 అంబులెన్స్

## వాహనంలో తనిఖీల సమీక్ష



**పినపాక ఆర్ సీ ఏప్రిల్ 8, (క్విక్ టు డే న్యూస్).**

మండలంలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ వాహనాన్ని బుధవారం సంబంధిత అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌కు చెందిన ఆడిట్ అధికారి కిషోర్, భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మనోహర్ తో కలిసి వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాలు, ఔషధాలు, ఆక్సిజన్ సిలిండర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్, వాహన నిర్వహణ పరిస్థితిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు వేగంగా, నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది స్పందన సమయం, కాల్ రిస్పాన్స్, రోగుల పట్ల వ్యవహార శైలి వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని అన్నారు...

# సోయాబీన్ ఉత్పాదకతలో తెలంగాణ అగ్రస్థానం

**పంట విస్తీర్ణం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు**

**2047 కల్లా మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించడమే లక్ష్యం**

**వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్**

**సోయాబీన్ పంట పరిశోధనలు, సాగుపై పీజేటీఏయూలో**

**మూడు రోజుల వార్షిక సమావేశాలు**




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8, (క్విక్ టుడే న్యూస్) :**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందని, సోయాబీన్ పంట విస్తీర్ణం పెంపునకు పకడ్బందీ చర్యలు తీసుకోవడం తో పాటు పంటల మార్పిడిలో భాగంగా ప్రత్యామ్నాయ పంటగా సోయాబీన్ సాగును ప్రోత్సహిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ అన్నారు. సోయాబీన్ పంట పై 56వ అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం వార్షిక సమావేశాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండోర్ లోని జాతీయ సోయాబీన్ పరిశోధనా సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. సమావేశాల రెండో రోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సోయాబీన్ పంట ఉత్పాదకతలో తెలంగాణ ముందంజలో ఉన్నప్పటికీ, పంట విస్తీర్ణంలో కొంత వెనుకబడి ఉందని, 2047 కల్లా పంట విస్తీర్ణం కూడా గణనీయంగా పెంచేందుకు తగిన కృషి చేస్తామన్నారు. సోయాబీన్ పంటలో అధిక దిగుబడి, ఉత్పాదకత నిచ్చే వంగడాల రూపకల్పన జరగాల్సిన అవసరం ఉందని, తద్వారా రైతులకు ఆదాయం పెరిగే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.. అలాగే వాతావరణ మార్పులను తట్టుకునే వంగడాల అభివృద్ధి ఎంతో అవసరమని, అధిక నీటి ఒత్తిడిని తట్టుకునే రకాల రూపకల్పన కూడా సోయాబీన్ లో అవసరం ఉందని వివరించారు. ఈ మూడు రోజుల సమావేశాల్లో వచ్చే సూచనలను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తుందని చెప్పారు. సోయాబీన్ అఖిల భారత సమన్వయ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కే హెచ్ సింగ్, ప్రాజెక్ట్ పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రపంచంలో సోయాబీన్ విస్తీర్ణం ఉత్పత్తిలో భారతదేశం ఐదవ స్థానంలో ఉందని, అయితే, ఉత్పాదకతలో మాత్రం వెనకబడిందని తెలిపారు. సోయాబీన్ సాగులో 1999 వ సంవత్సరం గోల్డెన్ పీరియడ్ అన్నారు, సోయాబీన్ ఉప ఉత్పత్తులను కేవలం పశుదానాగా మాత్రమే వాడుతున్నారని, అయితే ఇది ప్రోటీన్ రూపంలో ఆహారంగా పొందడానికి అనుకూలమని, ఇందులో ఎన్నో పోషకాలు ఉన్నాయని తెలిపారు. ఈ పంట సాగు వల్ల భూసారం పెరగడమే కాకుండా, ప్రకృతి వైపరీత్యం తట్టుకునే సహజత్వ గుణం ఉందని వివరించారు. పంట విస్తీర్ణం పరంగా తెలంగాణ వెనుక బడి ఉన్నప్పటికీ, ఉత్పాదకతలో మాత్రం ముందంజలో ఉందని వివరించారు. 2047 కల్లా దేశంలో40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడమే కాకుండా, 30 క్వింటాళ్ల ఉత్పాదకతే లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. సోయాబీన్ పంటపై జరుగుతున్న ఈ మూడు రోజుల సమీక్ష సమావేశాలకు సంబంధించిన వివరాలను విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం వివరించారు. ఈ కార్యక్రమంలో భారతనూనె గింజల పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ ఆర్కే మాతూర్, మాజీ ఉపకులపతి ఎస్ కె రావు తదితరులు పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ సమన్వయ పథకం వార్షిక సమావేశంలో పాల్గొంటున్నారు.

### జానారెడ్డి కుటుంబంపై అవాకులు

# చవాకులు పేలితే సాగర్ ప్రజలే బుద్ధి చెప్తారు

**పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**కొండేటి మల్లయ్య**



**మాడుగులపల్లి, ఏప్రిల్ 8( క్విక్ టుడే ):**

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ధర్మపురం గ్రామంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ జానారెడ్డి కుటుంబంతెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధిలోనూ, అటు చలకుర్తి నుంచి నేటి నాగార్జున సాగర్ నియోజకవర్గం వరకు జరిగిన అభివృద్ధిలో జానారెడ్డి గారి కుటుంబానిది కీలక పాత్ర అని మల్లయ్య అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిన చరిత్ర వారిదని కొనియాడారు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఎదిగిన జానారెడ్డి గారిపై అవాకులు చవాకులు పేలడం నోముల భగత్ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు.పదేళ్లలో మీరు చేసింది శూన్యం"మీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి నాగార్జున సాగర్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. అభివృద్ధి చేయలేక, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే నోముల భగత్ ఇప్పుడు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు" అని నిప్పులు చెరిగారు. భగత్ వైఖరిని సాగర్ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే రోజుల్లో వారే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారుఈ విలేకరుల సమావేశంలో నిల్వనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకిటి సత్యం, స్థానిక సర్పంచ్ దశరథ నాయకులు సైదిరెడ్డి,భాస్కర్ రెడ్డి,శంకర్,వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత ప్రవర్తన సరైనది కాదు...

**ఆగ్రహం వ్యక్తం చేసిన**

**కూసుపాటీ శ్రీనివాస్.. మంద హనుమంతు..**



**కొత్తగూడెం, ఏప్రిల్ 08, (క్విక్ టు డే న్యూస్).**

జిల్లాలో ఒక చిన్న పత్రికకు చెందిన విలేకరి తనకు ఉన్న కొంతమంది అనుబంధాలను ఆధారంగా చేసుకుని, "నాకంటే ఎవరూ లేరు" అన్న భావనతో అతిగా ప్రవర్తిస్తున్నాడని దళిత నాయకులు పూసపాటి శ్రీనివాస్, మంద హనుమంతు బుధవారం ఒక పరిగణలో తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో అపోహలు, అసంతృప్తి వాతావరణం నెలకొనే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అయన ప్రవర్తనపై పలుమార్లు సూచనలు చేసినప్పటికీ, దళిత నాయకుల మాటలను పట్టించుకోకుండా, ఇంకా అదే ధోరణిలో కొనసాగుతున్నాడని పేర్కొన్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన విలేకరి ఇలాంటి ప్రవర్తన ప్రదర్శించడం సమాజానికి మంచిది కాదని వారు అభిప్రాయ పడ్డారు.పత్రికారంగం సమాజానికి దారి చూపే వేదికగా ఉండాలని, నిజాయితీ, నిబద్ధతతో వార్తలను ప్రజలకు చేరవేయడం విలేకరుల ప్రధాన బాధ్యత అని దళిత సంఘాల నాయకులు తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పత్రికారంగాన్ని ఉపయోగించడం సరైంది కాదని, అలాంటి చర్యలు ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.ఈ తరహా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత పత్రిక యజమాని బాధ్యతగా వ్యవహరించి, ఇలాంటి అనుచిత ప్రవర్తన కలిగిన వ్యక్తులను నియంత్రించాలని, సమాజానికి ఉపయోగపడే మంచి విలువలు కలిగిన విలేకరులను ప్రోత్సహించాలని వారు కోరారు.జిల్లాలో శాంతి భద్రతలు, సామాజిక సమతౌల్యం కాపాడేందుకు అందరూ కలిసి పనిచేయాలని, పరస్పర గౌరవం, సహనం పాటించాలని దళిత సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా దళిత నాయకుడు దాసరి సాంబశివరావు మాట్లాడుతూ, ఇటువంటి అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ మంచిపనుల వైపు ముందుకు రావాలని, చెడు మార్గాలను పూర్తిగా విడిచిపెట్టాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా మంచి పేరు సంపాదించుకోవాలని, వ్యక్తిగత అహంకారంతో వ్యవహరించడం సమాజానికి హానికరమని ఆయన అన్నారు.అంతేకాకుండా, సమాజంలో ఐక్యత, శాంతి, సౌహార్ద వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, యువత సానుకూల దారిలో నడవాలని దాసరి సాంబశివరావు పిలుపునిచ్చారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

గురువారం 09 ఏప్రిల్ 2026 quicktodaynews.com



## మల్లన్న దేవుని కళ్యాణోత్సవంలో

## పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి

**స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్ష**





**బోడుప్పల్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ నివాసంలో శ్రీ మల్లన్న దేవుడు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, కొత్త చందర్ గౌడ్, భూక్య సుమన్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తదితరులు పాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## యోగాతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

**బోడుప్పల్ సర్కిల్-10 డిప్యూటీ కమిషనర్ శైలజ**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు బోడుప్పల్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీ పార్క్ లో యోగా క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోడుప్పల్ సర్కిల్-10 డిప్యూటీ కమిషనర్ శైలజ పాల్గొని ఎన్సీడీ డిసీజెస్ రాకుండా ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవోహెచ్ డాక్టర్ చైతన్యకుమార్, ఏఈ(ఎస్డబ్ల్యూఎం) మహేష్, సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన లంచగొండి హెడ్మాస్టర్




**మహబూబాబ్‌నగర్, ఏప్రిల్8 (క్విక్ టుడే న్యూస్):**
ఉపాధ్యాయుడు లంచావతారమెత్తాడు. ఏకంగా హెడ్మాస్టర్ లంచం తీసుకోవడంతో చర్చనీయాంశమైంది. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. గూడూరు మండలం అయోధ్యపురంలో పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇన్చార్జ్ ఎంఈఓగా వ్యవహరిస్తున్న రవికుమార్ టీచర్ ఫైల్ క్లియర్ చేయడం కోసం డబ్బులు డిమాండ్ చేశారు. బాధితుడు రూ.15000 లంచమిస్తూ ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు హెడ్మాస్టర్ ను పట్టుకున్నారు. రిటైర్డ్ కాబోయే ఉపాధ్యాయుడి నుంచి ముడుపులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు హెడ్మాస్టర్ పట్టుబడడంతో కలకలం రేపింది. విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# జిల్లాలో ఆడ శిశురక్షణ

# మహిళల ఆరోగ్య హక్కుల పరిరక్షణ

**చట్టబద్ధమైన వాయిద్య సేవల ప్రోత్సాహం**
**చట్టాలపై ప్రజలకు మరింత అవగాహన.**
**జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశం**
**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్.**






**మహబూబాబాద్ ఏప్రిల్ 8**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి మాట్లాడుతూ జిల్లాలో గర్భధారణ పూర్వ ప్రసవ పూర్వ రోగనిర్ధారణ పద్ధతుల (లింగ ఎంపిక నిషేధం) చట్టం, 1994 మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ ( ఎం టి పి ) చట్టం అమలు పరిస్థితి, సంబంధిత వైద్య సంస్థల పర్యవేక్షణ, చట్టబద్ధ నిబంధనల అమలు, రికార్డు నిర్వహణ, తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఆడ శిశు సంరక్షణ, లింగ నిర్ధారణ నిషేధం, గర్భస్థ శిశువు లింగ వివక్ష నివారణ, సురక్షిత గర్భస్రావ సేవలు, మహిళల ఆరోగ్య హక్కుల పరిరక్షణ, మరియు చట్టవ్యతిరేక వైద్యచర్యల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేకంగా రికార్డుల నిర్వహణ, రిపోర్టులు ప్రతి నెల 5వ తారీఖు లోపల పంపించాలని , స్కానింగ్ కేంద్రాలలో తప్పనిసరి డిస్ప్లే బోర్డులు, రిజిస్ట్రేషన్ ధృవపత్రాల ప్రదర్శన, సంబంధిత పరికరాల చట్టబద్ధ వినియోగం, అనుమతి లేకుండా సేవలు అందించరాదు, మరియు చట్టవ్యతిరేక లింగ నిర్ధారణ ప్రకటనలు / సేవలు పూర్తిగా నిషేధం అనే అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎంటి పి చట్టం కింద గర్భస్రావ సేవలు అనుమతి పొందిన సంస్థలలోనే, అర్హత కలిగిన వైద్యులచే, చట్టబద్ధ ప్రమాణాల ప్రకారం మాత్రమే నిర్వహించబడాలని సమావేశంలో స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్య భద్రత, గోప్యత, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి రాజీ ఉండరాదని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రీజినల్ మెడికల్ ఆఫీసర్ ( ఆర్ఎంవో), మాట్లాడుతూ, పి సి పి ఎన్ డి టి చట్టం ఉల్లంఘన, లింగ నిర్ధారణ, అనధికారిక గర్భస్రావాలు, మరియు రికార్డు లోపాలు వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత శాఖలు, పర్యవేక్షణ బృందాలు, మరియు వైద్య అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ చట్టాల అమలును కచ్చితంగా పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి. రవి రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలో ఆడ శిశు రక్షణ, మహిళల ఆరోగ్య హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ వైద్య సేవల ప్రోత్సాహం కోసం వైద్యశాఖ కట్టుబడి ఉందని తెలిపారు. పి సిపిఎన్డిటి , ఎం టి పి చట్టాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర రావు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ అరుణగైనకాలజిస్ట్, డి డబ్ల్యు ఓ సబిత, గవర్నమెంట్ ప్లీడర్ నాగేశ్వర్, కే వి రాజు, హెచ్ఈ, మానోహర్, లోక్య, కమలాకర్ డిసిపిఓ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వ దినోత్సవం పురస్కరించుకొని

**ప్రభుత్వ జనరల్ హాస్పటల్లో**
**విస్తృతస్థాయి అవగాహన.**
**స్థానిక సంస్థల అదన కలెక్టర్**
**లెనిన్ వత్సల్ టోప్పో.**

**మహబూబాబాద్ ఏప్రిల్ 8**






ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మహబూబాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, సురక్షిత ప్రసవం, తల్లి-శిశు సంక్షేమం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, తల్లి ఆరోగ్యం కుటుంబం సమాజ అభివృద్ధికి కీలకమని తెలిపారు. గర్భిణీ స్త్రీలు గర్భధారణ ప్రారంభ దశలోనే నమోదు చేసుకొని, నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. కనీసం నాలుగు సార్లు ఆంటెనాటల్ చెకప్‌లు చేయించుకోవడం ద్వారా గర్భధారణలో వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఔషధాలు, పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు, మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని, దీనివల్ల తల్లి శిశువు ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు. ప్రసవ సమయంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ఆ న ు వ త్ర ు లు న వ ు గ్ర సదుపాయాలతో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. తల్లి-శిశు మరణాల శాతాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, కంబాలపల్లి, మల్యాల గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలను 102 అంబులెన్స్ వాహనాల ద్వారా గవర్నమెం ట్ జనరల్ హాస్పిటల్‌కు తీసుకువచ్చి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన రక్తపరీక్షలు, బీపీ పరీక్షలు, హీమోగ్లోబిన్ స్థాయిల పరిశీలన, మరియు ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. అలాగే పోషకాహారం ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ, మరియు ప్రసవానికి ముందు, తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు. గైనకాలజిస్టులు డాక్టర్ రాధిక, డాక్టర్ శశి జోష్ణ మాట్లాడుతూ గర్భిణీలు 12 వారాల లోపు నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. 28 వారాల వరకు ప్రతి నెల, 28 నుండి 36 వారాల వరకు ప్రతి 15 రోజులకు ఒకసారి, 36 వారాల తరువాత ప్రతి వారం వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులను ముందుగానే గుర్తించడానికి అవసరమైన రక్తపరీక్షలు, స్కానింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. గర్భిణీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, తగిన విశ్రాంతి తీసుకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం ప్రసవానికి ముందుగానే ఆసుపత్రి ఎంపిక చేసుకోవడం చాలా అవసరమని వివరించారు. కుటుంబ సభ్యులు కూడా గర్భిణీలకు మద్దతుగా ఉండి, అవసరమైన సమయంలో ఆసుపత్రికి తీసుకెళ్లే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్లు డాక్టర్ వీరన్న, డాక్టర్ కరుణాకర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సాగర్, హెల్త్ ఎడ్యుకేటర్లు కె.వి.రాజు, గీత, శారద, హెచ్ఈఓలు లోక్య,కే ఎల్ ఎన్ స్వామి, అనిల్ కుమార్ ,హరినాథ్ ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది మరియు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు

# ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలి..

**వి.హెచ్.ఎస్.ఎన్.సి**
**సమావేశంలో సర్పంచ్ గూళ్ల**
**రజిత రాజు..**
**పిల్లలకు పౌష్టికాహారంతోపాటు**
**బాలామృతం పంపిణీ..**

**చిగురు మామిడి ప్రతినిధి ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ)**
చిగురుమామిడి:గ్రామస్తులందరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం,గ్రామ స్థాయిలో ఆరోగ్య నిర్ణయాలు తీసుకోవడం, ముఖ్యంగా అన్‌టైడ్ ఫండ్ ద్వారా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను వెంటనే పరిష్కరించడమే విలేజ్ హెల్త్ శానిటేషన్,న్యూట్రిషన్ కమిటీ ప్రధాన లక్ష్యంమని నవాబుపేట గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు తెలిపారు. మండలంలోని నవాబుపేట గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో బుధవారం వి హెచ్ ఎస్ ఎన్ సి మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పకుండా గర్భిణీలకు, బాలింతలకు,పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తుంద ని,గర్భవతులు బాలింతల సంక్షేమంతో పాటు పోషకాహారం అందిస్తున్నారని ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని కోరారు. అనంతరం పౌష్టికాహారం,బాలామృతంను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ ప్రసన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి బడుగు సంపత్,అంగన్వాడీ టీచర్లు కవిత,నిర్మల,రే ణుక,మహిళా సంఘం సిఎలు శారద,రజిత సరిత,ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

CINEMA

QUICK TODAY

quicktodaynews.com

గురువారం 9 ఏప్రిల్ 2026 




## అల్లు అర్జున్ మూవీ పేరు రాకా !

### టైటిల్ రిలీజ్ చేసిన చిత్ర బృందం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే గిఫ్ట్ అందింది. తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ చేయబోతున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'రాకా' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. విడుదలైన పోస్టర్‌లో అల్లు అర్జున్ మునుపెన్నడూ చూడని విభిన్నమైన అవతారంలో కనిపిస్తున్నారు. గుండుతో, కళ్లకు కాటుక పెట్టుకుని, ఒంటిపై వింత ఆక తులతో ఉన్న ఈ లుక్ చూస్తుంటే ఆయన ఏదో 'వేర్`బీస్ట్' (జంతువుగా మారే మనిషి) తరహా పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. 'జవాన' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం. ఆమె ఈ చిత్రంలో ఒక వీరనారి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. హాలీవుడ్ టెక్నీషియన్లు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం సహా 7 భాషల్లో 2027 వేసవిలో విడుదల చేసేందుకు చిత్రబందం ప్లాన్ చేస్తోంది.

# పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న బైకర్

టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'బైకర' బాక్సాఫీస్ వద్ద అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా, విడుదలైన ఐదు రోజుల్లోనే ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచే స్థాయిలో వసూళ్లు రాబడుతోంది. సాధారణంగా ఏ సినిమా అయినా వీక్‌డేస్‌లో కలెక్షన్లు తగ్గుముఖం పడతాయి. కానీ 'బైకర' విషయంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. రోజు రోజుకూ ఈ సినిమా పుంజుకుంటూ ముందుకు దూసుకెళ్తోంది. ముఖ్యంగా ప్రేక్షకుల నుంచి వస్తున్న పాజిటివ్ మౌత్ టాక్ ఈ చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారింది. ఆన్‌లైన్ బుకింగ్స్ కూడా ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. సోమవారం రోజు బుక్‌మైషోలో సుమారు 15.6 వేల టిక్కెట్లు అమ్ముడవ్వగా, మంగళవారం ఈ సంఖ్య 17.2 వేలకు పెరగడం విశేషం. భారీ పోటీ ఉన్నప్పటికీ, ప్రేక్షకులు ఈ హై `ఓల్టేజ్ యాక్షన్ స్పోర్ట్స్ డ్రామాపై చూపిస్తున్న ఆసక్తి సినిమా విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ చిత్రాన్ని దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర తెరకెక్కించగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మించింది. సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటించగా, సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించారు. అలాగే అతుల్ కుల్కర్ణి కూడా తన నటనతో ఆకట్టుకున్నారు. ఇక సంగీత దర్శకుడు జిబ్రాన్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకు మరింత బలం చేకూర్చింది. ముఖ్యంగా రేసింగ్ సీక్వెన్స్‌లలో ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చొబెడుతోందని సినీ ప్రియులు అభిప్రాయపడుతున్నారు. కొత్త కాన్సెప్ట్, ఎమోషనల్ డ్రామా, యాక్షన్ ఎలిమెంట్స్ కలగలిపిన 'బైకర' ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటూ బాక్సాఫీస్ వద్ద విజయపథంలో దూసుకుపోతోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా మరింత భారీ వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.






## లవ్ ఇన్సూరెన్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్

### స్టేజ్‌పై దర్శకుడికి భార్య నయన్ సర్ప్రైజ్

విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్, క తిశెట్టి జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా రూపొందింది. ఈ చిత్రాన్ని నయనతార తన బ్యానర్‌పై నిర్మించడం విశేషం. ఇటీవల ఈ సినిమా తమిళ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో దర్శకుడు విఘ్నేష్ శివన్ మాట్లాడుతుండగా, అనూహ్యంగా నయనతార స్టేజిపైకి వచ్చి అందరినీ ఆశ్చర్య పరిచింది. ఆమె సడన్ ఎంట్రీతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. తన భార్యను స్టేజిపై చూసిన విఘ్నేష్ భావోద్వేగానికి గురయ్యాడు. కళ్లలో నీళ్లు తెచ్చుకున్న ఆయనను నయనతార దగ్గరికి వెళ్లి కౌగలించుకొని ఓదార్చింది. ఈ సన్నివేశం అక్కడున్నవారినే కాదు, అందరిని కూడా కదిలించింది. నయనతార తన భర్తకు ఇచ్చిన భావోద్వేగ మద్దతు చూసి ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'రియల్ లైఫ్‌లో నిజమైన భాగస్వామ్యం ఇదే' అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ విÖడియాలో వైరల్‌గా మారింది.



## దురంధర్-2 విజయంపై స్పందించని దీపిక

### విమర్శకులకు ఘాటు సమాధానం

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ స ష్టిస్తోంది. అయితే, ఈ సినిమా విజయంపై రణ్‌వీర్ భార్య, నటి దీపికా పదుకొణె ఇప్పటి వరకూ స్పందించకపోవడంపై విమర్శలు ఎదురయ్యాయి. తాజాగా ఈ ట్రోల్స్‌పై ఆమె తనశైలిలో సమాధానమిచ్చారు. ఒక ఇన్‌స్టా పేజ్‌లో 'దీపికా తన భర్త సినిమాను ఎందుకు చూడడం లేదు. దాని గురించి ఎందుకు మాట్లాడట్లేదు' అని పెట్టిన పోస్ట్‌పై ఆమె స్పందిస్తూ.. 'విÖ అందరికంటే ముందే నేను ఆ సినిమాను చూశాను. ఈ విషయం విÖకు తెలీదు. ఇప్పుడు చెప్పండి ఎవరు ఎవరిని విమర్శించాలి' అంటూ వ్యంగ్యంగా కౌంటర్ ఇచ్చారు. సోషల్ విÖడియాలో పోస్ట్ పెట్టనంత మాత్రాన తన భర్తకు మద్దతు ఇవ్వడం లేదని అనుకోవడం సరికాదని ఆమె ఈ రిపె(్లతో స్పష్టంచేశారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో రూ.1000 కోట్ల మార్క్‌ను దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా సరికొత్త చరిత్ర స ష్టించింది. రణ్‌వీర్‌తో పాటు ఆర్.మాధవన్, అక్షయ్‌ఖన్నా వంటి స్టార్స్ నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com